

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం | 17 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 3

## నేడు ఐటీడీఏలో గిరిజన దర్బార్



*భద్రాచలం, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి ):*

భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం గిరిజన దర్బార్ నిర్వహిస్తున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం తెలిపారు. ఈ గిరిజన దర్బార్ 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో జరుగుతుందని, అన్నిశాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని తెలిపారు. గిరిజనులు వారి సమస్యలకు సంబంధించి అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందజేయాలని తెలిపారు.



## మద్యం మత్తులో ... కారు డ్రైవర్ బీభత్సం

రోడ్డు వెంట ఉన్న దుకాణాలోకి దూసుకెళ్లిన కారు

బాలుడికి తీవ్ర గాయాలు

డ్రైవర్ తో సహా ఇద్దరు పరారీ

*ఇల్లందు,, ఫిబ్రవరి 16, ప్రజాజ్యోతి:*

ఫుల్ గా మద్యం సేవించి మితిమిరిన వేగంతో కారు నడుపుతూ రోడ్డు వెంట ఉన్న దుకాణాలకు దూసుకెళ్లి విధ్వంసం సృష్టించిన సంఘటన ఆదివారం మండలంలోని ఒడ్డుగూడెం పంచాయతీ పరిధిలో చోటుచేసుకుంది. క్షణాల్లో జరిగిన ఈ సంఘటన చూసి స్థానికులు తీవ్ర భయాందోళనకు కళ్ళు మూసుకొని తెరిచేలోగా విధ్వంసం జరగడంతో ఒకసారి ఉలిక్కిపడ్డారు. సంఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాద్ నుంచి ఇల్లందు వైపుకు వస్తున్న కారు నెహ్రూ నగర్ సమీపంలోని ఒడ్డుగూడెం పంచాయతీ రోడ్డు వెంట గల శ్రీ వైష్ణవి చికెన్ సెంటర్ కిరాణా దుకాణంతో పాటు మరో రెండు డబ్బా కిరాణా దుకాణాల పైకి దూసుకెళ్లిందన్నారు. ఈ సమయంలో ద్విచక్ర వాహనంపై సైతం దూసుకెళ్లడంతో ద్విచక్ర వాహనం సైతం ధ్వంసం అయిందని తెలిపారు. అదే సమయంలో వస్తువులు కొనుగోలు చేసుకునేందుకు దుకాణానికి వచ్చిన బుర్రు రుత్విక్ పైకి దూసుకొని వెళ్లడంతో తీవ్ర గాయాలై కాలు విరిగిందని తెలిపారు. తీవ్ర మద్యం మత్తులో ఉన్న డ్రైవర్ తో పాటు మరో ఇద్దరు యువకులు హుటాహుటిన కారు దిగి వాహనాన్ని అక్కడే వదిలేసి పారిపోయారని పేర్కొన్నారు. గాయపడిన బాలుడిని వైద్యశాలకు తరలించి, కారు నెంబర్ తో సదరు కారులో ప్రయాణించిన డ్రైవర్ తో పాటు మరో ఇద్దరు యువకులపై పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు.




## పేరయ్య ... ఆరోగ్యం ఎలా ఉంది..

*ఇల్లందు, ఫిబ్రవరి 16, ప్రజాజ్యోతి:*

తుమ్మల ప్రధాన అనుచరుడు, సీనియర్ నాయకుడు కనగాల పేరయ్య ఆరోగ్యం ఎలా ఉందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అడిగి తెలుసుకున్నారు. ఆదివారం హైదరాబాద్ వెళ్తూ మార్గ మధ్యలో ఇల్లందులోని కనగాల పేరయ్య ఇంటికి వెళ్లి తేనేటి విందు స్వీకరించి ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొప్పుల సమ్మయ్య, ప్రభునాథ్, మల్లూరు శ్రీను, పెండ్యాల రాజు, పరుచూరి వెంకటేశ్వర్లు, రామిశెట్టి జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.



## గోదావరిలో దూకిన గుర్తు తెలియని వ్యక్తి



*భద్రాచలం, ఫిబ్రవరి 16( ప్రజాజ్యోతి ):*

భద్రాచలం బ్రిడ్జి వద్ద గోదావరిలో ఓ గుర్తుతెలియని వ్యక్తి దూకి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది.
దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మధ్యాహ్నం సమయంలో గోదావరి వంతెనపై ఓ గుర్తుతెలియని వ్యక్తి చెప్పులు విడిచి ఉండటంతో గోదావరి నదిలో దూకినట్లుగా వారు చెబుతున్నారు. ఆ వ్యక్తి వివరాలు మాత్రం తెలియరాలేదని, గల్లంతైన వ్యక్తి ఆచూకీ లభిస్తే పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు. గల్లంతైన వ్యక్తి కోసం గత ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## రాజ్యాంగ పరమైన హక్కులు సాధించేందుకు పోరాటాలకు సిద్ధం



*ఇల్లందు, ఫిబ్రవరి 16, ప్రజాజ్యోతి:*

ఏజెన్సీ గౌడులకు రాజ్యాంగ పరమైన హక్కులను సాధించేంత వరకు పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ రాష్ట్ర ఏజెన్సీ గౌడుకుల పరిరక్షణ కమిటి రాష్ట్ర కన్వీనర్ నరాటి వెంకటేశ్వర్లు, సలహాదారుడు కొత్త వెంకటేశ్వర్లు, నాయకుడు బంధం నాగయ్యలు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని ముకుందాపురం గ్రామంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఏజెన్సీ పరిరక్షణ కమిటీ పిలుపులో భాగంగా ఇల్లందు మండల స్థాయి ఏజెన్సీ గౌడుకులస్తుల ఆత్మీయ సమ్మేళన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం 342 5వ షెడ్యూల్ ప్రకారం ఏజెన్సీ గౌడ్ కులస్తులు ఆదివాసీలుగా నమోదు అయ్యారని, అధికారులు, పాలకులు కుమ్మక్కై ఏజెన్సీ గౌడ్లకు ఇవ్వాల్సిన ఆదివాసి ధ్రువీకరణ పత్రాలు ఇవ్వటం లేదని పేర్కొన్నారు. అదే విధంగా కొంతమంది స్వార్థపరులు ఏజెన్సీ గౌడులకు ఉన్న సొసైటీలను నిర్ధాక్షణంగా రద్దు చేయడం జరిగిందని, ఆనాటి నుండి ఏజెన్సీ ప్రాంతంలోని గౌడులు జీవితాలు అంధకారంలోకి నెట్టబడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకపక్క ఏజెన్సీ గౌడులను బీసీల జాబితాలో చేర్చి బీసీలకు అందేటువంటి సంక్షేమ పథకాలు కూడా అందకుండా, మరో పక్కా ఏజెన్సీ గౌడ్లు ఎస్టీలను ఎలాంటి సంక్షేమ పథకాలు అందనివ్వకుండా, ఏజెన్సీ గౌడు కులస్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. ఏజెన్సీ గౌడుకులస్థులు యస్టీలా, బిసిలా అనేది అధికారులు, పాలకులు తెల్చకుండా కాలయాపన చేస్తున్నారని పేర్కొన్నారు. ఏజెన్సీ గౌడుకులస్థులు ఉప్పొంగిన ఉద్యమస్ఫూర్తితో హాజరై ఈ సదస్సును విజయవంతం చేసారన్నారు. ఇదే ఉద్యమస్ఫూర్తి మన హక్కుల సాధనకై గమ్యం చేరేవరకు ముందుకు సాగాలని సూచించారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఏజెన్సీ గౌడు కుల పరిరక్షణ కమిటి నాయకులు మొడెం. వెంకన్న, బసవ వెంకటేశ్వర్లు, ఉమ్మాగాని సత్యం, రేసు ఏల్లయ్య, బత్తిని సాయన్న, బత్తిని రాంమూర్తి, యాసారపు. తిరుపతి, గౌడ కులస్తులు పాల్గొన్నారు.

## ఇల్లందు వ్యవసాయ మార్కెట్ వారు చేయూత



*గుండాల.పిబ్రవరి16.ప్రజాజ్యోతి*

గుండాల మండల.బాటన్న నగర్ గ్రామం లో పూర్తిగా ఇల్లు కాలిపోయి నిరశ్రాయిలు అయిన భీమయ్య కుటుంబానికి ఒక నెలకు సరిపడా నిత్యవసర వస్తువులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమం ఇల్లందు మార్కెట్ యార్డ్ గ్రేడ్ 3 కార్యదర్శి నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమం తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ గ్రామ మహాసభలు విజయవంతం



*పాల్వంచ(రూరల్), ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి ):*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కిన్నెరసాని, యానంబైలు గ్రామాలలో సిపిఐ గ్రామ శాఖ మహాసభలు,కొంగర అప్పారావు,వద్దే వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగినాయి,ఈ సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ,ప్రజా పాలన గ్రామ సభలలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులు తదితర ప్రభుత్వ పథకాలు కొత్తగూడెం శాసనసభ్యులు గౌరవనీయులు కూనంనేని సాంబశివరావు ద్వారా అందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చూస్తామని. అలాగే రోడ్లు,మంచినీరు సౌకర్యాలు లేని గ్రామాలకు ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించడానికి కృషి చేస్తామని అన్నారు.మహాసభల సందర్భంగా కిన్నెరసాని గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన 10 కుటుంబాల వారు సిపిఐ పార్టీలో చేరడం జరిగింది. వారికి ముత్యాల విశ్వనాథం,పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్ర రావు పార్టీ శాలువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు,అనంతరం కిన్నెరసాని గ్రామంలో 17 మందితో,యానంబైలు గ్రామంలో 15 మందితో నూతన కమిటీలు ఎన్నుకొని,కిన్నెరసాని గ్రామ కమిటీ కార్యదర్శిగా ఎస్.కె ఖాసిం ,సహాయ కార్యదర్శిగా శెట్టిపల్లి లక్ష్మణ రావు యానంబైలు గ్రామ కమిటీ కార్యదర్శిగా వద్దే కిరణ్ ,సహాయ కార్యదర్శిగా అల్లె నరసింహారావు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది,ఈ కార్యక్రమంలో సిపిఐ పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్రావుపార్టీ నాయకులు నిమ్మల రాంబాబు,యస్ విజయ్ కుమార్ ,పెద్దబోయిన సుభద్ర, గుమ్మడి లక్ష్మి,గద్దల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బారికేడ్ ను ఢీకొని పరారైన దుండగులు

*భద్రాచలం, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి ):*

భద్రాచలం పట్టణంలో ముగ్గురు వ్యక్తులు ద్విచక్రవాహనంపై అర్ధరాత్రి సమయంలో అతివేగంగా వెళుతూ కానిస్టేబుల్ ఆపేందుకు ప్రయత్నించినా చిక్కకపోవడంతో ఆ దుండగులు బారికేడ్ ను ఢీకొట్టి పరారయ్యారు. ఈ సంఘటనలో వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన కానిస్టేబులకు సైతం స్వల్పంగా గాయాలయ్యాయి ఈ సమాచారం అందుకున్న సీఐ రమేష్, ఆ కానిస్టేబుల్ తో కలిసి వాహనాన్ని వెంబడించగా వాహనం వదిలి వారి వెంట ఉన్న బ్యాగుతో పరారయ్యారు. ఇదిలా ఉండగా ఆ దుండగులు బ్యాగుతో పరారు కావడంతో అందులో గంజాయి ఉండవచ్చని భావిస్తున్నారు. అయితే దుండగులు వదిలి వెళ్లిన వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



*పాల్వంచ, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి ):*

ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర కీలకం ఆట పాటలు, చిలిపి పనులు కష్టం, సుఖం ఇలా ఏదైనా కాని మన వెన్నంటే ఉండి నేనున్నాను అంటూ ధైర్యం చెప్పేదే ఒక స్నేహం. ఆనందం, బాల్యం,స్మృతులు, కరచాలనాలు,చెమ్మగిల్లిన కళ్ళతో అలింగనాలు గురువుల మందలింపులు తలుచుకుంటూ ఒకసారి వయస్సు మరచిపోయి చిన్న పిల్లల కేరింతలతో పాఠశాల అవరణం కోలాహలంగా మారింది. ఈ ప్రాంగణంలో అడుగు పెడుతూనే హోదాలను మరిచి ఒకరి నొకరు ఆత్మీయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.బొల్లోరుగూడెం ప్రభుత్వ పాఠశాలలో 2004-05 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పండుగగా మారింది,రెండు దశబ్దాల తర్వాత ఎక్కడెక్కడికో వెళ్ళిన వారు కొందరు,ఎక్కడెక్కడో స్థిర పడిన వారు కొందరు,ఉద్యోగాల్లో కొందరు, సహ దర్మచరినిలుగా కొందరు,వివిధ స్తితుల్లో జీవిస్తూ తమ మిత్రులను కలవాలనే కలంపులో ఆనాటి విద్యార్థులైన కొంత మంది విద్యార్థులకు ఆలోచన కలిగింది,ఈ సమ్మేళనంలో తమ గురువుల బోధనలు తమ కుటుంబ పరిస్థితులు నాటి చిలిపి చేష్టలను క్రమశిక్షణ పేరుతో గురువుల దండనలు తలుచుకుంటూ సాగిన పూర్వ విద్యార్థుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి,దివంగతులైన ఉపాధ్యాయులు బ్రహ్మాచారి,రాజుతెలుగు పండిట్ లు ఇందిరా సైన్స్ టీచర్ పి ఈ టీ మురళి గార్లకు నివాళులు అర్పించారు,ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు ,నాగేశ్వర రావు,సుధాకర్,పద్మలత,జే.వి.ఆర్,శ్రీనివాస్,వి.టి ఆర్ ,కూర్మేశ్వర్ రావు,సీతారామలక్ష్మి,శారద,శ్రీనివాస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆడిన ఆటలు పాటలు అలరించాయి, వచ్చిన పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో పొద్దు పోయే వరకు గడిపి బరువెక్కిన హృదయాలతో ఎవరి గమ్య స్థానాలకు వారు కదిలారు.

## కొమరం వంశీయుల విలవేల్పు రెక్కల రమక్క జాతర సందర్భంగా ఆటల పోటీలు ప్రారంభం

**– కొమరం రాంబాబు వెంకటేశ్వర్లు**

*ఆళ్ళపల్లి.పిబ్రవరి16.ప్రజాజ్యోతి*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలంలో మర్కోడు పంచాయతీ గల పెద్దూరు గ్రామంలో రెక్కల రామక్క జాతర కొమరం వంశీయులు జాతరను ఈనెల 18వ తారీకు నుండి ప్రారంభమై 5 రోజులపాటు జాతర నిర్వహించబడును కావున భక్తులందరూ అధిక సంఖ్యలో విచ్చేసి ఈ రెక్కల రామక్క జాతరను తిలకించి ఆ అమ్మవారి దర్శనం. ఆశీస్సులు పొందగలరని కొమరం వంశీయులు కోరుచున్నారు. అదేవిధంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ ఈ జాతర సందర్భంగా వాలీబాల్ జిల్లాలవారి ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ క్రీడా ప్రారంభం 17వ తారీకు నుండి మొదలై మూడు రోజులపాటు జరుగుతాయన్నారు. క్రీడాకారులకు ఉచిత భోజన సదుపాయం



ఏర్పాటు చేశామన్నారు .ఆసక్తి గల వారు ఈ ఫోన్ నెంబర సంప్రదించగలరు కొమరం రాంబాబు 8499031522 కొమరం వెంకటేశ్వర్లు 8500108266 ఈ కార్యక్రమంలో కొమరం వంశీయులు రెక్కల రామక్క ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు


## రెండు ఆటోలు ఎదురెదురుగా ఢీ

**ఒక ఆటో డ్రైవర్ కు గాయాలు, మరో ఆటో డ్రైవర్ పరారీ**

*టేకులపల్లి, ఫిబ్రవరి 16, ప్రజాజ్యోతి :*

మండలంలోని రోల్లపాడు క్రాస్ మూలమలపు వద్ద రెండు ఆటోలు ఎదురెదురుగా ఢీ కొట్టిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం టేకులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ రోళ్ళపాడు క్రాస్ మూలమలుపు వద్ద ఒక గుర్తు తెలియని ఆటో మరొక ఆటోను ఢీకొట్టడంతో టేకులపల్లికి






చెందిన ఆటో బోల్తా పడింది. టేకులపల్లి ఆటో డ్రైవర్ కి తీవ్ర గాయాలయ్యాయి, ప్రస్తుతం గాయపడిన డ్రైవర్ ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వెళ్లడం జరిగింది. ఢీ కొట్టిన మరొక ఆటో డ్రైవర్ పారిపోయారు.

## సేవాలాల్ మహారాజ్ ఆశయాలను కొనసాగించాలి

**తెలంగాణా దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ లక్ష్మ**

*టేకులపల్లి, ఫిబ్రవరి 16, ప్రజాజ్యోతి :*

తెలంగాణా దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి బాణోత్ లక్ష్మ ఆధ్వర్యంలో ఆదివారం సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్ర పటానికి పూల మాలవేసి హారతి ఇచ్చి కొబ్బరి కాయలు కొట్టారు. అనంతరం సద్భావన సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సంఘం జిల్లా అధ్యక్షులు మాలోత్ జగ్గుద్దష్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను కొనసాగించాలని అన్నారు. బంజరుల ఆరాధ్య దైవం అతను అహింస, ధర్మం గొప్పతనాన్ని బంజారాలకు తెలియజేయడానికిజన్మించినమహానుభావునిగా భావిస్తారని, మానవాళికి సన్మార్గాన్ని నేర్పిన మహానీయుడు శ్రీ సంత్ సేవాలాల్ ఆయన మార్గం ఆచరణీయం అహింస మార్గాన్ని బోధించి బ్రిటిష్ వాళ్లపై తిరుగుబావుట ఎగరవేసిన వారు. జాతి ప్రయోజనాల కోసం అహర్నిశలు పనిచేసిన సేవాలాల్ అందరికీ ఆదర్శం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాటి నాగేశ్వ రావు, సువన్, మంగీలాల్ , కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# కరపత్రాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే తెల్లం

***భద్రాచలం టౌన్,ఫిబ్రవరి 16 (ప్రజజ్యోతి):***



పట్టణంలోని మార్చి 12 నుంచి 23వ తేదీవరకు అష్టలక్ష్మి వైభవ దీపికలో నిర్వహించే అష్టలక్ష్మి యాగానికి సంబంధించి రాఘవ నిలయంలో కరపత్రాలను ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఆదివారం ఆవిష్కరించారు. భద్రాచలం నుంచి నాలుగు కిలోమీటర్ల దూరంలో నిర్వహించే ఈ యాగానికి భక్తులు పెద్దసంఖ్యలో హాజరవుతారని అష్టలక్ష్మి వైభవ దీపిక నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఠం వ్యవస్థాపకులు పీతాంబరం రఘునాధచార్యస్వామి, ప్రముఖ స్వచ్ఛంద సంస్థల సేవకులు గాదె మాధవరెడ్డి, నక్కా భాస్కరరావు, వెంకటరెడ్డి, ఎల్.వెంకటేశ్వర్లు, బాలాజీ, అష్టలక్ష్మి వైభవ దీపిక సభ్యులు పాల్గొన్నారు.

# ఈనెల 20న చలో హైదరాబాద్

## పోడు భూములకు పట్టాలి ఇవ్వాలి



***టేకులపల్లి, ఫిబ్రవరి 16,ప్రజాజ్యోతి :***

టిఆర్ఎస్ ప్రభుత్వం సావుదారుల దగ్గర తీసుకున్న పోడు భూములు తిరుగు ఇవ్వాలని సాగు చేసుకుంటున్న సాగుదారులకు పట్టాలు ఇవ్వాలని, సీతారామ ప్రాజెక్టు నీళ్లను రోల్లపాడు రిజర్వాయర్కు మళ్లించాలని కోరుతూ ఈనెల 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ టేకులపల్లి మండలం కొప్పురాయి పంచాయతీ లక్ష్మీపురం గ్రామంలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎట్టి నరసింహారావు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు ఈ జిల్లాలో ప్రారంభమై పక్కనే ఉన్న తుమ్మలచెరువు టేకులపల్లి మండలం రోల్లపాడు చెరువులను రిజర్వాయర్ గా మార్చి లక్షలాది ఎకరాలకు నీళ్లు అందించవచ్చు కానీ ఈ ప్రభుత్వం నీళ్లు ఇవ్వకుండా బయట ప్రాంతాలకు తరలిస్తుందని దీనివలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన అన్నారు.గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం గుంజుకున్న పోడు భూములను తిరిగి ప్రభుత్వం ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 14 నెల లు అవుతున్న అధికారంలోకి వచ్చి ఒక్క హామీని కూడా అమలు చేయలేదని ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు 420 హామీలు ఇచ్చిందని ఏ ఒక్కటి అమలకు నోచుకోలేదని ఆయన అన్నారు ఈ సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామిక హక్కుల కోసం తెలంగాణ ఉద్యమకారులకు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇంటి నిర్మాణం చేపడతామన్న హామీ కూడా అమలు చేయాలని వారు అన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 20న చలో హై దరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ మండల నాయకులు కృష్ణ శ్రీను మధు రాజు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా రామయ్య నిత్య కల్యాణం

***భద్రాచలం, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి ):***



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం అంతరాలయంలో మూలవరులకు 108 స్వర్ణపుష్పాలతో అర్చన అర్చకులు జరిపారు. అంతరాలయంలోని ధృవమూర్తులకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ అభిషేకంలో పాల్గొన్న భక్తులు మురిసిపోయారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యపూజలు భక్తిశ్రద్ధలతో జరిపారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణమూర్తులను ప్రాకార మండపానికి తీసుకువచ్చి శాస్త్రోక్తంగా నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.